హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:10.05.2025 సమయం:18.20 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పులను, సైనిక చర్యను ఈ సాయంత్రం నిలిపి వేస్తున్నట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు.
2. గిరిజనుల వ్యవసాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం 12 వేల 600 కోట్ల రూపాయలతో సౌరగిరి జల వికాస్ పథకం ప్రవేశపెడుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
3. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ముమ్మరంగా కొనసాగుతోంది.
4. రాష్ట్రంలో రానున్న 3 రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

---------------------------

**FUR REV INDIA-PAK CEASEFIRE**

భారత పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పులను, సైనిక చర్యను ఈ సాయంత్రం నిలిపి చేశారు. పాకిస్తాన్ సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ ఈ మధ్యాహ్నం భారత సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్ కు ఫోన్ కాల్ చేశారని, దీనితో రెండు దేశాల మధ్య దాడులను నిలుపు చేస్తున్నామని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ సాయంత్రం న్యూ ఢిల్లీలో విలేఖరులకు తెలియచేశారు. భూతలం, గగనతలం,

సముద్రతలంపై అన్ని కాల్పులను నిలిపి చేస్తున్నామని, ఇరుపక్షాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారనీ ఆయన చెప్పారు. రెండు దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరళ్ళు మళ్ళీ ఎల్లుండి మధ్యాహ్నం 12 గంటలకు చర్చిస్తారని మిస్రీ చెప్పారు. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చల ద్వారా ఈ అవగాహన ఏర్పడిందని అధికార వర్గాలు తెలియచేశాయి. ఇంకా ఏ ఇతర అంశంపైనా, ఎక్కడా చర్చలు జరిపే విషయం గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**------------ బైట్ విక్రమ్ మిస్రీ ------------**

**NSD**

-----------------------------------

**భద్రాద్రి కొత్తగూడెం**

రాష్ట్రంలో గిరిజనుల వ్యవసాయం కోసం ఇంధిరా సౌరగిరి జలవికాస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం 12 వేల 600 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆయన చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 37 కోట్ల రూపాయలతో నిర్మించే 6 విద్యుత్ సబ్ స్టేషన్లకు ఆయన ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులు, రైతులు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తునే కొత్తగా మరికొన్ని పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో 57 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మరో 30 వేల ఉద్యోగాల

నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలియజేశారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయలు నీటి పాలు చేసిందని ఆరోపించారు. 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి తమ ప్రభుత్వంపై విమర్శలకు దిగుతుందని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పీటీసీ/భద్రాద్రి కొత్తగూడెం**

--------------------------

**సౌరగిరి సీఎం**

నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూర్ లో సౌరగిరి జల వికాస్ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఈ నెల 18వ తేదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అచ్చంపేట శాసన సభ్యుడు చిక్కుడు వంశీ కృష్ణ తెలిపారు.

**పీటీసీ**

--------------------------

**విద్యార్థులు:**

యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయిన 23 మంది తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన,

సాంకేతిక విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు అంద చేసిన లేఖ మేరకు మంత్రి స్పందించారు. యూనివర్శిటీ డీన్ తో, జిల్లా యంత్రాంగంతో మాట్లాడి ఆ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యతీసుకోవాలని మంత్రి సూచించారు.

**MSL**

------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**చార్ ధామ్ యాత్ర**

చార్ ధామ్ యాత్ర సజావుగా సాగుతోందని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఇప్పటివరకు 4 కోట్లకు పైగా భక్తులు చార్ ధామ్ యాత్రను సందర్శించారని ఆయన తెలిపారు. దేశ సరిహద్దు వద్ద ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చే పుకార్లను నమ్మవద్దని ఆయన యాత్రికులకు సూచించారు. యాత్ర సజావుగా సాగేందుకు యాత్రికులకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

**NSD**

----------------------------

**ధాన్యం లీడ్**

రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. దీనిపై ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.

**డెస్క్**

-----------------------

**ధాన్యం-నల్లగొండ**

నల్లగొండ జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు 998.68 కోట్ల విలువైన 4. 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. ఇది రాష్ట్రంలోనే అత్యధికమని చెప్పారు.జిల్లాలో ప్రతి రోజు సుమారు 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తూ 500 లారీల ద్వారా రైసు మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన పంట చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు.

**పీటీసీ...నల్లగొండ**

-------------------------

**ధాన్యం-మహబూబాబాద్**

అకాల వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు. డోర్నకల్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ధాన్యం రాశుల వద్ద టార్పాలిన్ లను అందుబాటులో ఉంచాలని, కాంటాలను వేగవంతం చేసి లోడింగ్, రవాణా త్వరిత గతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

**పీటీసీ...మహబూబాబాద్**

-----------------------------

**ధాన్యం- జనగామ జిల్లా**

జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలంలోని ధాన్యం కొనుగోల కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింఈ రోజు సందర్శించారు. ధాన్యం చేరిన వెంటనే కొనుగోలు చేసి,. ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.అకాల వర్షాల నేపథ్యంలో సరిపడా టార్పాలిన్లను,గన్ని సంచులను అందుబాటులో ఉంచుకోవాలని, ధాన్యం తరలింపునకు అ0గుణంగా..లారీలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**పీటీసీ...జనగామ**

------------------------------

**ధాన్యం-భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యాసంగి సీజన్‌లో ఇప్పటి వరకు రూ. 54 కోట్ల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. జిల్లాలో 145 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు దళారుల ప్రలోభాలకు లోనుకాకుండా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యంను విక్రయించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేటప్పుడు నిర్ణీత తేమశాతం ఉండేటట్లుగా రైతులు చూసుకోవాలి కలెక్టర్ సూచించారు.

**పీటీసీ...భద్రాద్రి**

-----------------------

**ధాన్యం సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ధాన్యం సొమ్ము సంబంధింత రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ సందప్ కుమార్ ఝా సంబంధింత అధికారులను ఆదేశించారు. పెందుర్తి, కోనరావుపేట మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఈ రోజు తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు.

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల**

----------------------------

**వాతావరణం**

రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఒక తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, జిల్లాల్లో గంటకు 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలుల వీయవచ్చని తెలిపింది. ఈ ఏడాది ముందుగానే అంటే ఈ నెలాఖరు నాటికి నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉందని పేర్కొంది.

**డెస్క్**

-------------------

**ఇందిరమ్మ ఇళ్లు**

ఆసిఫాబాద్ జిల్లాలో అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని కలెక్టరే వెంకటేష్ దోత్రే చెప్పారు. ఇళ్ల దరఖాస్తుదారుల జాబితాలు పరిశీలించి

అనర్హుల పేర్లు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జనక్ పూర్ లో దరఖాస్తుదారుల జాబితాను ఆయన ఈ రోజు పరిశీలించారు.

**పీటీసీ/ఆసిఫాబాద్**

-----------------------

**మిషన్ శక్తి**

జనగామ జిల్లాలోని బాల బాలికలకు భద్రతా, భరోసా కల్పించేందుకు మిషన్ శక్తి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

**పీటీసీ**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రాత్రి 8 గంటల 20 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-----------------------